ప్రచారంలో దూకుడు పెంచిన అన్నా



ఉత్సాహంగా సాగుతున్న అన్నా ఎన్నికల ప్రచారం

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం వినూత్నంగా సాగుతోంది. నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు సకుటుంబ సపరివార సమేతంగా ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మార్కాపురం మండలం, మున్సిపాలిటీ, పొదిలి మండలం, నగర పంచాయతీ, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాల్లో అన్నా కుటుంబంతో పాటు ఆయా మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పూర్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబుతో పాటు ఆయన సతీమణి దుర్గాకుమారి, కుమారుడు కృష్ణచైతన్య, కోడలు అనూషతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అన్నా రాంబాబుతో పాటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు మద్దతు ఇచ్చి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమం ఉంటుందని ఎన్నికల ప్రచారంలో అన్నా సకుటుంబ సపరివార సమేతంగా స్పష్టం చేస్తున్నారు. నియోజకవర్గం అభ్యర్థి అన్నా రాంబాబు అందరివాడిగా ఉండటం, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దైవ భక్తి కలవాడిగా, సేవా తత్పరుడిగా ప్రజా సేవకోసం నిరంతరం తపన పడే మనిషిగా ఉండటం నియోజకవర్గం ప్రజల అదృష్టం అని, ఇద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామంటూ ప్రజలు అంతే ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం విశేషం.

ముస్లిం సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్



ఎన్నికల ప్రచారం చేస్తున్న షంషేర్, మగ్బుల్ బాషా

మార్కాపురం: రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లింల ఆర్థిక స్థితిగతులు మారిపోయాయని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీబేగ్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని ముస్లిం ఓటర్లు ఉండే ప్రాంతాల్లో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషాతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన ముస్లింలకు ఎటువంటి రెకమెండేషన్ లేకుండా వచ్చాయన్నారు. ఇప్పటి వరకూ ఆయా రాజకీయ పార్టీలు మైనార్టీలను ఓట్ల బ్యాంకుగానే ఉపయోగించుకోగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల కోసం 7 ఎమ్మెల్యే, 4 ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని చెప్పారు. ఈ విధంగా ముస్లింల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక నేత వైఎస్ జగన్ అన్నారు. ఇప్పుడున్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ముస్లింలు వెళ్లాలంటే మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కొనసాగాలంటే వైఎస్ జగన్‌తో పాటు ఎంపీగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబులను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. పలువురు ముస్లింలు నాయకులను సంతోషంగా తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించి సన్మానించి మా ఓట్లు వైఎస్సార్ సీపీకి వేస్తామంటూ చెప్పారు. నజీర్ అహ్మద్, ఆసీఫ్‌ఖాన్, అమీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

అన్నాను కలిసి మద్దతు తెలిపిన బీసీలు



అన్నాను సత్కరిస్తున్న బీసీ నాయకులు

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీసీ నాయకులు బుధవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబును కలిసి మద్దతు తెలిపారు. అంబాపురం గ్రామానికి చెందిన జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కట్టా రమణయ్య యాదవ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ నాయకులు రాంబాబును కలిసి సన్మానించి మద్దతు తెలిపారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని బీసీ నాయకులను అన్నా కోరారు.

ఫ్యాన్‌కు ఓటేస్తేనే మళ్లీ సంక్షేమ పథకాలు



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి అరుణారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే మళ్లీ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బసిరెడ్డిపల్లె, లక్ష్మీపురం తాండ, ఎస్సీ కాలనీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. ఎంపీపీ ఎం వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు ఏ.కేశవరెడ్డి, ఎంపీటీసీ బాలమ్మబాయ్, నాయకులు నారు అశోక్‌రెడ్డి, నారు మాధవరెడ్డి, కొణతం రంగారెడ్డి, వెంకటరెడ్డి, సర్వేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

తొమ్మిది మద్యం బాటిళ్ల స్వాధీనం

కొమరోలు: అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్థానిక ఎస్సై మధుసూదన్‌రావు స్వాధీనం చేసుకున్నారు. కొమరోలు ప్రధాన రహదారిలో అక్రమంగా 9 మద్యం బాటిళ్లను ఓ వ్యక్తి తీసుకుని వెళ్తుండగా ఆ మద్యం బాటిళ్లను ఎస్సై మధుసూదన్‌రావు స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మద్యాన్ని అక్రమంగా విక్రయించినా, తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



కవాతు చేస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

కొమరోలు: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని గిద్దలూరు సీఐ దాసరి ప్రసాద్ కోరారు. పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పురవీధుల్లో పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు. సీఐ దాసరి ప్రసాద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఒక్కరూ విధిగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు సంయమనం పాటించాలని తెలిపారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వైఎస్సార్ సీపీలోకి 15 కుటుంబాలు



కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ కుటుంబాలు

బేస్తవారిపేట: మండలంలోని వంగపాడుకు చెందిన 15 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరాయి. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీటీసీ మల్లెల శేఖర్‌రెడ్డి, సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెద్దనల్లకాల్వలో ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న కోమలతరెడ్డి, నాయకులు

కంభం: మండలంలోని పెద్దనల్లకాల్వ పంచాయతీ పరిధిలో బుధవారం సాయంత్రం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు కోమలతరెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సి అవసరం ఉందని ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ పాలడుగు ఓంకారం, మాజీ సర్పంచి రాజేశ్వరరావు, నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రవి, చెరుకుపల్లి రవి, దమ్ము పుల్లయ్య, యేసు, దమ్ము లింగయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న నాయకులు

తర్లుపాడు: మండలంలోని నగేళ్లముడుపునకు చెందిన బీరపోగు సామ్రాజ్యం ఇటీవల వడదెబ్బ కారణంగా మృతి చెందిన నేపథ్యంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని మండలంలోని ప్రజాప్రతినిధులు కలిసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

ఫతేపురంలో..

మండలంలోని ఫతేపురంలో ఇటీవల జనరేటర్ తగిలి గాయపడిన గోసుల చిన్న యోగయ్యను సర్పంచ్ అంజయ్య, వైస్ ఎంపీపీ కందుల సుజాత, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి తదితరులు కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యంచెప్పారు. వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, నాయకులు మేకల వెంకటరెడ్డి, ఉతురు కోటయ్య, రామకోటి, శేషు, బ్రహ్మయ్య, గణేష్, బాల నరసింహులు, నరసయ్య, వల్లాల శీను, ప్రభావతి, పెద్ద పిచ్చయ్య, చిన్న పిచ్చయ్య పాల్గొన్నారు.

అన్నాను గెలిపించే బాధ్యత మీదే



ప్రచారంలో అన్నా సౌజన్య, తదితరులు

మార్కాపురం రూరల్: ఈ నెల 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబును గెలిపించుకుందామని ఆయన కుమార్తె అన్నా సౌజన్య ప్రజలను కోరారు. బుధవారం వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనే లక్ష్యంతోనే తన తండ్రి రాంబాబు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రెండు ఓట్లను అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు వేసి గెలిపించాలని కోరారు. దొడ్డ భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, వార్డు ఇన్‌చార్జి రోజ్ లిడియా, మల్లిక, పలువురు మహిళలు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

మార్కాపురం: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన వివాహిత వెన్న భవానీ తన ఏడు నెలల కుమారుడు హేమ విశాల్‌తో కలిసి కనిపించకుండా పోయింది. ఈ మేరకు పట్టణ పోలీసుస్టేషన్‌లో భర్త రమేష్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రెహమాన్ తెలిపారు.

వైద్యశాలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ సురేష్

బేస్తవారిపేట: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సురేష్ బుధవారం తనిఖీ చేశారు. లేబర్ గది, రక్త పరీక్షలు, మెడిసిన్ గదులు, రికార్డులను పరిశీలించారు. వైద్యశాలలో అందుతున్న సేవలు, నీటి వసతిపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ఎండ సమయంలో తిరగవద్దని, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, వడదెబ్బపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజ్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దాచూరి

బేస్తవారిపేట: ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలపడంలో ఉపాధ్యాయ ఉద్యమనేత దాచూరి రామిరెడ్డి ఎనలేని సేవలు అందించారని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఓవీ వీరారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాశీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయ కళ్యాణ మండపంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి జిల్లా కార్యదర్శి ఐవీ రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. దాచూరి మనమధ్యలో లేకున్నా ఆయన త్యాగం, గొప్పతనం, పోరాటం వెలకట్టలేనివని కొనియాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.రవి, నాయకులు షేక్ అబ్దుల్‌హై, జి.ఉమామహేశ్వరి, చిన్నస్వామి, రాజేష్ సులోచన పాల్గొన్నారు.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India & Anr.)

Name and address of candidate : **ANNA VENKATA RAMBABU, 10-104-12A, JAWAHAR NAGAR COLONY, MARKAPUR-523316, ANDHRA PRADESH**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **111-MARKAPURAM ASSEMBLY CONSTITUENCY**

I **ANNA VENKATA RAMBABU**, a candidate for the above mentioned election declares for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No & dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.NO.99/ 2024. DT : 17.04.2024	UNDER INVESTI GATION	171(F), 171(H) OF IPC; 155(2) CRPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF MODEL CODE OF CONDUCT ALLEGED IN ISSUING PETROL COUPONS TO BIKES
2	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.NO.87/ 2024. DT : 04.04.2024	UNDER INVESTI GATION	171(F) OF IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF OF MODEL CODE OF CONDUCT IN SUPPLYING OF FOOD FOR PUBLIC IN MEETING
3	1st A.J.M.F.C COURT. MARKAPUR	Cr.NO.71/ 2024. DT : 22.03.2024	UNDER INVESTI GATION	171(F) OF IPC; THE ALLEGED OFFENCE IS VIOLATION OF OF MCC ALLEGED IN PARTICIPATING SLAB WORK INAUGURATION

(B) Details about cases of conviction for criminal offences

Sl No	Name of Court & date (S) of order(S)	Description of Offence(S) & Punishment imposed	Maximum punishment Imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd/- ANNA VENKATA RAMBABU
111- MARKAPURAM ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH.

FORMAT C-1

(For candidates to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India & Anr.)

Name and address of candidate : **CHANDRA SEKHAR TATIPARTHI**, 2-405,AYYAPPA NAGAR, VINUKONDA ROAD, YERRAGONDAPALEM VILLAGE AND MANDAL, PRAKASAM Dt – 523327, ANDHRA PRADESH

Name of Political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **102- YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY**

I **CHANDRA SEKHAR TATIPARTHI**, a candidate for the above mentioned election declares for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. & date	Status of case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	A.J.F.C.M COURT, MARKAPUR	Cr.No.70/2024 Dt.17-04-2024	UNDER INVESTI GATION	171 (H), 171(F) OF IPC AND 155(2) OF Cr.P.C; THE ALLEGED OFFENCE IS UNLAWFUL ASSEMBLE AND SUPPLY OF FOOD WITHOUT PERMISSION
2.	A.J.F.C.M COURT, MARKAPUR	Cr.No.73/2024 Dt.23-04-2024	UNDER INVESTI GATION	171(F) OF IPC ; THE ALLEGED OFFENCE IS VOILATION OF MODEL CODE OF CONDUCT IN SUPPLY OF FOOD IN PUBLIC MEETING
3.	A.J.F.C.M COURT, MARKAPUR	Cr.No.74/2024 Dt.23-04-2024	UNDER INVESTI GATION	171(H) OF IPC ; THE ALLEGED OFFENCE IS VOILATION OF MODEL CODE OF CONDUCT IN AFFIXING THE WALL STITCHES AT WALLS

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & Date(s) of Order(s)	Description of offence(s) Punishment imposed	Maximum Punishment imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd/- CHANDRA SEKHAR TATIPARTHI
102-YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH